సాహితీస్రవంతి

కథానిక

మోక్షప్రాప్తిరస్తు!

ఆది పరమరహస్యం! వర్తమాన మహా పీఠపు పవిత్ర జలంలో స్నానంచేశాడు ఏదో మనసులో ధ్యానంచేశాడు! ఆయన మోములో కళ నృత్యం చేస్తోంది

వద్యాసీనుడయ్యా డాయన! ఆ సదస్సులో అది చాల అవసరం! అతని ప్రధాన శిష్యు డడిగిన ప్రశ్నకు సమాధాన మివ్వడమే ఆ సమయంలో ఆయన ప్రధాన కర్తవ్య మన్న!!

ప్రధానశిష్యు డడిగిన ప్రశ్న

దేవా! మన మత సిద్ధాంతం బాగానేఉంది! మోక్షం ప్రాప్తించటానికి మన సిద్ధాంతం తక్కువగా ఉపకరిస్తుంది! కానీ ఒకటే సందేహం! ఒకవేళ వాడు ఆకలితో మాడి చనిపోయే జీవాలయితే ఆ జనమంతా ఏంచేస్తున్నట్టు ఎట్టెదున్నం వారి పొట్టకు పెట్టలేనంత దిగ్భాగ్యాన్ని అనుభవిస్తున్నారా! అంత స్వార్థం - నిర్దాక్షిణ్యం వారిలో ప్రబలిందా! లేదు మంచీ-చెడుల సంఘర్షణలో మంచికే విజయం. అది చరిత్రపాది చేసత్యం ఇన్నియుగాలు గడిచినా మంచికి స్థానం లేకుండా ఉంటుందా? యుగధర్మమే నిరూపిస్తుంది అందుకు మనం విదారించాల్సిన అవసరమే లేదు.

నిర్దయుంచుకున్న కాలం పూర్తికావట చేత వర్తమాన మహాపీఠపు వరలా భవితవ్యంలోకి అడుగు పెట్టలేకపోయాడు

సంతృప్తిగా కళ్ళు తెరిచాడు

"స్వామీ! అయితే మన ఊహ నిజమే!"

ఊహ ఉపమేమిటి? ఏ పెద్ద! కనులారా కాంచాం గదా! అన్నాడు వర్తమాన మహాపీఠపు.

"స్వామీ సందేహం!"

"ఏమిటి?"

"ఒకవేళ వాడు తరమ దశలో మోక్షం పొందించేవారైతే మనుష్యులు నడవటానికై ఏర్పాటు చేసిన ఆ దిమ్మెదారుల మీద దాచాల్సిన అవసరమేమిటి? హాయిగా ఉ టివద్దే దాచవచ్చుకదా?"

అదే తన్పు! ఆదర్శంగా నడిచిన వారు ఎడుట మోక్షం పొందిన దారికే ఎక్కువ విలువ ఉంటుంది. ఇంటిలో కూర్చొని పొందటం కేవలం స్వార్థమే అవుతుంది. అందుకే ఆ మహనీయుడు ఆకాశం నందిరిగా భూదేవి అసవంగా ఒక్కొక్కలే వస్త్రాలుగా ధరించి నడిచి ఎడుట మోక్షం పొందించుకుంటున్నారు. ఏ పని చేసినా నలుగురి కోసం చేయటమే అభ్యుదయం క్రిందకు వస్తుంది!"

ప్రధాన శిష్యుడికి కూడా అనుమానం పటాపంచలయ్యింది.

గురువుగారికి పాదాభివందనం ఆచరించి లేచి తక్కాపోయాడు

వర్తమాన మహాపీఠపు సంతృప్తిగా గాలి పీల్చి వదిలాడు ఆ తకంటే ఆయనకు కావల్సింది మాత్రమేముంది? ముందుతరాల్లో ఆయన మతం ప్రకారం మోక్షం పొందించుకొనేవారు అనేకమంది కనిపించాడుగదా!

తలయెత్తినవాడంటే...

—శ్రీ సానికొమ్ము కృష్ణారెడ్డి

రండి! నిల్చింది నేను
రండి! నిల్చింది నేను
గుండియ నా గొంతుకలో
నుండి మాటాడుతుంది
మనమంతా యువకులమను
మాటకు తెగ నవ్వుతుంది ॥రం॥

ఉడుకుర క్తముందా? స
ముజ్జ్వలత్వముందా? మరి
మాటవరసకే మనం
యువకులం! ఉగదులం!
కర్తవ్యం మరచినాము
క్రాంతిగీతి వలకలేము
ఎవరైనా నినదిస్తే
గిరులలోని పెంజీకటి
గుహలవోలె నినదిస్తాం
అందుకనే మనమంటే
మానవులకు పరిహాసం ॥ర॥

వెల్తురునిచ్చే దీపం
అది ఎంతో మంచిదిగదా
ప్రాణంకేసే గరళం
అది చాలా చెడ్డదిగద
ఏదైనా సృజియించే
సత్తా మనుజుల ఉన్నది
ఏదోకాదు పలానిదే
చేయాలని కదా మనం
కలిసి చెప్పుకుంటున్నది
చెప్పండి ఒక్కసారి
చేతనా సహాతులు కండి
నిజం వొప్పుకొనవిదాడు
నిండు మనిషి కాజాలడు ॥ర॥

ఏమిటి చేశాము మనం
పేదికలలో చెప్పటమా
ఏమిటి చేశాము మనం
సభలవద కలవటమా
ఏ పెల్లుచు పంచినాము
ఏ ప్రగతిని తెచ్చినాము
ఎడుల కీ తాత్పారం
అన్నక్యతలు పేదనలు
స్వకీయాత్మ వంచనలు
కాలు కదనలేదు భయం
చేతి నెత్తలేదు భయం
మానవులలో ఎంతా
పాతకిడ్డు ప్రాణితుంది ॥రం॥

మౌనంగా ఉంటారేం
మీ శంకను గుర్తించా
మీ అంతర్యాలేమిటో
నేను నిల్చిమాట్లున్నా ॥రం॥

నిజమే మరి కలిసున్నది
నిన్నా మొన్నటి మాటది
నిజమేమరి తగవున్నది
మొన్న మొనటి పూటది
ప్రజా శిరాల మీద
మతం మత్తు నవ్వుకొంది
దెయ్యముంది
మంత్రముంది
పాపకంలో పుడకలాగ
పూజారుల స్వార్థముంది
అదారపు ముళ్ళకంప
అడుగడుగున గుచ్చుకొంది
సంఘం నడ్డివ కూత
అస్పృశ్యతా ప్రణముంది
నిజమే నే కాదనదని
నిన్న మనకు కలిమున్నది
వాటిని పోషించుకొన్న
కాలం కత్తుల వంతెన
మనుజుల నేడ్చించిన దది
మనల తెగడు కొన్నదదే ॥ర॥

నిన్న గాదు నేటి మాట
ఆ కాలం మారింది గద
తగవు లేని కాలం గద
సగటు జీవం ప్రమాణంగా
నడుస్తున్న పాలన గద
దట్టం ప్రజ కంటున్నది
సమయం ప్రజ కంటున్నది
కరళ్ళంద్ర జ్యోత్స్నలాగ
వసంత వనమ్మలాగ
కలహారాల్ ఇనుమించే
సహకారాల్ వికసించే
నవయుగం వచ్చి దికదా!
ఎందుకు మన నాడుల్లో
తాత్పారం పేడుతుంది? ॥రం॥

మరి ఎందుకు లోకంలో
ప్రగతి జబ్బు పడుతున్నది?
ఏ బాధలు
ఏ భయాలు
మనలను నిర్జీవంగా
వీరత్వం నచియించే
పగటివేష గాండ్రనుగా
పరిమారిచి వేస్తున్నవిగ
సత్యత చేయిస్తున్నవిగ
నమత కుంగదీస్తున్నవిగ
నలుగురి పరపన అద్దం
ఎదుట నిల్చొడన్న భయం
దెనందిన అవసరాల
అల్ప సహకారాలకు
దచిన వర్గాన్ని గోకి
ఇల భేదపు మోదినాకి
ఏదో బా ధ్యవికి
గోడ వెనుక యాచిస్తాం ॥రం॥

నలుగురిలో ద్వేషిస్తా
గోడ వెనుక యాచిస్తాం
గోడ వెనుక కుంపుంది
గోడ వెనుక మతం పుంది
గోడ వెనుక మన నీడలు
రాతియాగానికి మోడలు
గోడవతల మన మూర్తులు
అవర్యాన్ని వొలికించే
ప్రట్టే నాటకాల, పాత్రలు ॥రం॥

స్వార్థం విడువెత్తు మనకు
నిస్వార్థత వొత్తు మనకు
కక్కుర్తి కాస్త మనకు
అడ్డదారి లాభమనే
భ్రమా దపలం మనం
పరైన దారిన వెళ్ళే
దమ్ములేని మొగళ్ళం
మనిషిగ బ్రతకాలంటాం
మళ్ళీ జదిసి పడుతుంటాం ॥రం॥

తల నెత్తిన వాడంటే
తెర యెత్తిన కాంతినావ
ఆ సత్యం రుజువైనది
ఆ నిజాల అడుగుజాడ
అవిగో భూగోళంపై
అగుపిస్తూ వినిపిస్తూ
అదిగో భూగోళంపై
చీకటిని చీల్చిన సూర్యుడు
ఎడాడుల తడ్చిన మేఘుడు
ఉరికెక్కిన జనసేతలు
అమృతం పంచిన మాతలు
పరిమళయుత సదాగతులు
మానవత పరిరక్షక
మహాతత్వాన ధర్మదులు
జగతి బాధ తమ బాధగ
నిలపించిన స్నేహితు
మృతవీదుల కంఠాలు
ఉదయసింహనాదాలు
మార్గం నిర్దేశిస్తూ
కర్తవ్యం బోధిస్తూ
అవిగో భూగోళంపై
అడుగుజాడల్లో ఏగో ॥ర॥

అందుకనే మన శిష్యుడు
మంచితనం కావాలి

గ్రంథసమీక్ష

గంగు

రచయిత: శ్రీ వట్టికోట ఆళ్వారుస్వామి
వెల: ఆరు రూపాయలు
ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం విజయవాడ 4

గంగు సమకాలీన రాజకీయ చరిత్రను చిత్రించే నవల ముక్కచెక్కలై కొంతభాగం మద్రాసు రాష్ట్రంలోను, మరికొంతభాగం నైజాం సంస్థానాధీనపు పొలంలోను ఉన్న తెలుగుజాతి ఈనాడు విశాలాంధ్రగా రూపొందకముందు అనేక అవరోధాలను ఎదుర్కొన్నది. అనేక మహోద్యమాలను పాగించింది ఈ ఉద్యమాల ప్రభావంగా సాంఘిక ఆర్థిక జీవితంలో తీవ్రమైన మార్పులు వచ్చాయి తెలంగాణాలో అలాంటి పరివర్తనను చిత్రించేనవలే గంగు

1940 45 మధ్యకాలం భారతదేశమంతటా స్వాతంత్ర్య ఉద్యమం పెల్లుబుకుతున్న కాలం ముఖ్యగా స్వదేశ సంస్థానాలలో భూస్వామ్య వ్యవస్థపైన జరుగుబాటు పెల్లుగ విజృంభించిన కాలం తెలంగాణాలో కూడా ఈ కాలం చరిత్రాత్మకమైనకాలం. నేను దాన్నమదొరా నీ కాల్మొక్తా" అనే అత్యంత పీడనస్థితినుండి సామాన్య మానవుని సముద్ధరించి సాటి మానవులలో సగర్వంగా తలయెత్తుకొని తిరిగేటట్లు రాజకీయ చైతన్యాన్ని ఆత్మగౌరవాన్ని ప్రబోధించిన ఉద్యమాల రోజులవి ఆరోజుల్లో పైతాం సంస్థానాధీనపు జంట దుష్ట మత శక్తులు, గ్రామాలలోని ఎటేల్ పట్వారీ, వతన్‌దార్లు లాంటి పీడకుల పీడనదిన మహోజ్వల చరిత్ర మన స్వాతంత్ర్య ఉద్యమంలో మణిపూసలా చిరిచి రచయిత అకాలమరణ కారణం అసంపూర్తియైన నవలయైనా ఒకదారిద్రదళవరకూ కథాచిత్రణకుండట వల్ల గంగు లో ఆకొరత కన్పించదు. తెలంగాణాలో ఆంధ్ర మహాసభ అందులోని కమ్యూనిస్టు కాంగ్రెస్ వరాల పాత్ర అనాటి తదితర రాజకీయ పార్టీల ధోరణి ఈ నవలలో చిత్రి పబడ్డాయి

గ్రామసీమల్లో దొరల వతన్‌దార్ల ప్రజల్పోద్యోగుల దౌర్జన్యాలు చైతన్య యుతంగా ప్రజలు సాగించే పోరాటాలను సమ్మేళనయడానికి చేసే కృషిలు. మతం దేవుని పేరుకూడా అడ్డు పెట్టుకొని ఉద్యమాలను అణచడానికిచేసే నీచ ప్రయత్నాలను ఈ నవలలో శ్రీ ఆళ్వారుస్వామి బాగా చిత్రించారు

ఒకప్పుడు దొరల స్నేహంతో శ్రీలపై అహంభావం గావించిన కంసాలి నాగిబాబణం తన భార్య శీలానికే ముప్పురానున్న కారణంగామారి కైకళ్ళలో బడి క్రమ గా రాజకీయ చైతన్యం పొందడం, పూనాలో ఉన్నతవిద్య నభ్యసించిన నవనీతం గాంధీ బాబి వీరలింగయ్య దొర జగయ్య పెత్తందారు వెంకట్రావు తండ్రి వెంకట్రావుకు తెలియకుండా పారిపోయి విప్లవోన్ముఖులతో కలిసి తండ్రికి విసెత్తించిన సుజాత ఈ నవలలో ముఖ్యపాత్రలు

గంగు నవల ఎక్కువభాగం చారిత్రక గాథగా నడించింది. ఆనాటి రాజకీయ పార్టీలు. వారి ఆనాటి నమ్మకాలు దరిద్ర తప్పని రుజువు చేసినపటనలతోసహా ఇదులో కన్పించాయి

రచయిత గ్రామీణ పరిస్థితులను దృశ్యాలనూ పాత్రల మన స్తత్వాలనూ వారి గాథనమ్మకాలనూ వాస్తవికంగా చిత్రించారు

ఈ నవలకంటా మెరుగుబడిన్నీ తీర్చాలన్న రచయిత ఆశయం నెరవేరకముందే పాత్రస్మరణం చెందడంవల్ల ఈ నవలలో ఇంకా చేయవలసిన సరుదాట్లు కొన్ని స్ఫురి చనా అనేమంతఅట కం కావు తెలంగాణా చరిత్రలోని ఒక అధ్యాయాన్ని తడివిన్నట్లనిపించి ఈ నవలనువెలికి తీసు కురావడానికి సహాయపడిన మిత్రులందరూ అభినందనీయులు

—తుమ్మల

అనుమానం (నాటిక)

రచన: శ్రీ గన్నిశెట్టి వెంకటేశ్వరరావు
ప్రచురణ 'ఇంద్రాణి' విజయవాడ 2
వెల రు 1-00

సీతావతి ఒక సంపన్న గృహస్థుడు వున్నంతలో తీపాత్ని 'విందు'గా అనుభవిస్తున్న వ్యక్తి

అయితే అతనిమీద ఒక 'రోకావాడు' వచ్చివడింది ఆయన తన భార్యను పీకనులిమి దండేశాడని నిజమో అబద్ధమో అదిఆయనకూ ఆ దచ్చినాడతకు మాత్రమే తెలిసి వు దాలి

యాతా వాతా ఆ జనవాక్యం పలితమేమంటే ఆయన కొడుక్కెదురూపిల్లవ్వడు-వాళ్ళది భార్యల్ని దండే వంశమనే నమ్మకం కారణంగా

సీతావతి సమీప బంధువు ఒకాయన యీ రహస్యభేదనకు పూనుకుంటాడు సీతావతికి పునర్జన్మలో నమ్మక కల్పించి 18 సంవత్సరాల తరువాత ఆయుధార్యే తిరిగి పునర్జన్మించి దని విశ్వసించేస్తాడు ఆ ఆ మ్యాయిద్వారా అసలు రహస్యం వెలికి తీయడానికి ప్రయత్నిస్తాడు ఆ ప్రయత్నంలో సీతావతి గుండె పగిలి దనిపోతాడు

శ్రీ వెంకటేశ్వరరావుగారు నాటికల రచనలలో సిద్ధహస్తులు ప్లాట్ బాగుంటుంది. ఇతివృత్తలో నవ్యతవుంది. ఏకాకికలకు ప్రాణప్రదమనిపించే 'సస్పెన్సు'ను చివరకంటా యెంతో దక్కగా పోషించారు.

ఇతివృత్తం కొత్తదే శ్రీ లోకావాదాలు అనుమానాలు మంచివాళ్ళ ప్రాణాల్ని సైతం తోడేస్తాయనేచెప్పడమేఈనాటికప్రయోజనం, ప్రయోజనం పరిమితమే అయినా దక్కటి ప్రదర్శనయోగ్యమైన నాటికను ఆంధ్ర నాటక రంగానికి అందించిన శ్రీ వెంకటేశ్వరరావు గారు అభినందనీయులు.

—తు ల

పాటలు పాడే బొమ్మల పుస్తకం (బాలసాహిత్యం)

వెల:- రు 150 రు
ప్రచురణ యూనివర్సల్ నాలెడ్జి సర్వీస్
193 మౌంట్‌రోడ్డు మద్రాసు 2

అక్షరాలు నేర్చుకొనే పసిపాల కోసం అందమైన బొమ్మలతో పాటు ఆ మొదలు ఆ వరకు తెలుగు అక్షరాలు యీ చిన్న పుస్తకంలో వున్నవి

ఒక్కొక్క అక్షరంతోపాటు ఆ పుటలోని ఒక చిన్నయీలాంటి ఉపకరణంఅమర్చారు అక్కడ ఆపుటకు వ్రేలితోశేలిక నొక్కితే ఒక ప్రత్యేక ధ్వని వస్తుంది పసిపిల్లలు ఆ అక్షరాలను గుర్తు పెట్టుకోవడంలో ఈ పద్ధతి సరదాగానూ ఆసక్తిదాయకంగానూ ఉంటుంది

అక్షరాభ్యాసం దశలో పిల్లలకు ఇట్లే పద్ద పాఠశాలలో కూడా ఈ చిన్న పుస్తకం మంచి బోధనోపకరణగా ఉపయోగపడుతుంది.

ఇంగ్లీషులోనైతే మార్కెట్‌లో ఇలాంటి పుస్తకాలు కావలసినన్ని లభిస్తాయి తెలుగు మాత్రం బహుశా ఇలాంటి పుస్తకం ఇదే మొదటిది

—తు ల

శేరళ గవర్నరు సలహాదారుగావున్న శ్రీ గో దన్‌నారాయణ్ ఈనెల 14వ తేదీన తన పదవినుండి విడుదలై ఢిల్లీకి వెళ్ళారు.

గొఱ్ఱెలను మేకలను సంధానపరచి సంకరజాతి సృష్టి

ప్రస్తుతం జాతులను సంధానపర్చి తద్వారా నూతన సంకర జాతిని సృష్టించుట కష్టం మామిడికి. మరొకజాతి మొక్కకు సంకరపరచుట మూలంగా ఎలాంటి పరిణామం కలగదని శాస్త్రజ్ఞుల అభిప్రాయం కాని యీ విషయంలో జయం పొందాలని ఎంతోమంది జీవశాస్త్రజ్ఞులు తగు పరిశోధనలు చేస్తూనే వున్నారు ఇప్పుడు ఇల్లేరియాలో ప్రొఫెసరు కిరిల్ బ్రాంకోవ్ అతని ప్రతిభావంతుడు హూలో దికోవ్ కలిసి అనేక నూతన పరిశోధనలు జరుపుతున్నారు. ఆ దుర్గొర్రెలకు మేకలకు సంధానపరచి తత్ఫలితంగా నూతన సంకరజాతిని సృష్టించటంలో శీఘ్రమైన పరిశోధనలు చేస్తున్నారు. వారి పరిశోధనలలో అవలంభించిన పద్ధతులు మనం తెలుసుకుందాం.

సంకరపర్చదలచిన మేక గొర్రెలను ఎన్నికచేసి ప్రాథమికదశలో వాటి రక్తాన్ని కొద్ది కొద్దిగాతీసి ఒకదాని రక్తం మరొకదానికి ఎక్కిస్తారు ఆ విధంగా అవి రైలుగిలాచేయవయటలు, మగ జీవాణువుకు అనుకూలమైనట్లుగా మెల్లగా మారుస్తారు.

గొఱ్ఱెను తల్లిగా ఎన్నుకొని మేకను తండ్రిగా ఎన్నుకొని గొఱ్ఱెమీద మేకను దాటించినపుడు ఆ పుట్టిన సంకరజాతి పిల్లలు తల్లి (గొర్రె) పోలికలే ఎక్కువగా కలిగి వున్నాయి అయితే కొన్ని తల్లి లక్షణాలు కూడా వాటికి అబ్బలేదు కొన్ని తండ్రి) లక్షణాలు అబ్బినాయి తండ్రి (మేకపోతు వలె ఇవి వెనుకకాళ్ళపైన లేచి నిలబడగలవు వాటి తోకలు పైకి ఎత్తుకొని వున్నాయి ఇక మేకకు తల్లిగా ఎన్నుకొని గొర్రెపోతును తండ్రిగా యెన్నుకొని మేకమీద గొర్రెను దాటించినపుడు - పుట్టిన సంకరజీవి బాహ్య లక్షణాలన్నీ తల్లి (గొర్రె) వలె వున్నప్పటికీ గొర్రెపోతు (తండ్రి) లక్షణాలు కూడా కొన్ని సంక్రమించాయి అవి గడ్డం లేకుండా వుండుట, పెద్ద తోక కలిగి వుండుట

అదగొర్రె (తల్లికి) మగ మేకకు పుట్టిన సంకరజీవి ఉన్ని (మామూలు గొర్రె వున్ని కంటే) మెత్తగా కొంచెం సన్నమెక్కువగా వున్నది అ డ మే క గొర్రె పోతు లకు పుట్టిన సంకరదాని ఉన్ని మామూలు మేక నుండి లభించిన ఉన్నికంటే ఎంతో సున్నితంగా ఉన్నది ఇక ఈ సంకర రకములు అధికంగా వున్ని విస్తకలిగాయి తల్లి దండ్రి ఈ రెండు ఒక కత్తిరింపులో 1 కి కిలో గ్రాముల చొప్పున మాత్రమే ఉన్ని నిచ్చగా, సంకరరకము ఒక్కొక్కటి 4 9 కిలోగ్రాముల ఉన్ని నిచ్చాయి

రెండు జాతులమధ్య సంతానోత్పత్తి జరుగుట కష్టంకాదని జాగ్రత్తగా శాస్త్ర పద్ధతుల నవలంబించి సంకర శక్తి ప్రాబల్యంతో వంశపారంపరంగా వచ్చే గుణగణాలను అనుకైవడాలలో అర్పేటట్లు చేయవచ్చుననీ ఆ విధంగా అభివృద్ధి నూతన గుణగణాలను శాశ్వతంగా నిలబడిపోయేట్లు చేయవచ్చుననీ ఈ శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధనా ఫలితాలు తెలుపుతున్నాయి.

పిల్లల పోషణ

(8 వ పేజీ తరువాయి)

గురించి అర్థం చేసుకొనేటట్లు చూస్తాము

మేము పనిచేసే వేళలు వెడువేడుగావున్నందువల్ల ఇంటివద్ద ఎవరో ఒకరము వుంటూ వుంటాము సామాన్యంగా మేము పిల్లలలో రోజుకి ఒక అరగంట గడుపుతాము ఆ సమయ లో వారికి లెక్కలు చేయడంలోనో ఆట లలోనో శరీర వ్యాయామంలోనో సహాయం చేస్తూ వుంటాము అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏమంటే పిల్లలకు శిక్షణ ఇవ్వడమనేది మా సాధారణ నిత్యకృత్య నిర్వహణ తోపాటే జరుగుతుంది అదివేరే ఒక పనిగా జరగదు

పిల్లల పెంపకంలో అన్నిటికంటె ఉత్తమమైన విషయం మనం వాళ్ళముందు పోయరి పోటుల్లాగా కూర్చోకు డా ఎల్లప్పుడూ ఏదో ఒక పనిచేస్తూ వు డటం లేకపోతే పనిచేయకుండా కూర్చోరడమనేది మానవునికున్న హక్కులలో ఒకటనే అభిప్రాయం వారికి కలుగుతు ది నాయనమ్మల పెంపకం పిల్లలకు హాని కలిగిస్తున్నదని మా భావ దీనివల్లనే మేము నాయనమ్మలను కించపడుస్తున్నామని కాదు వృద్ధాప్యం మూలంగా వారు ఏ పని చేయలేక పూరికే పిల్లలను దగ్గర పెట్టుకుని కూర్చు టారు అదిమాని ఏ పని చేయకుండా పిల్లలను కనిపెట్టుకుని కూర్చోరడమే పెద్దల పని అని ఆ పిల్లలు భావిస్తారు ఏదో ఒక పని చేసేవారివద్దకు పిల్లలు చేరడంలో ఆశ్చర్యలేదు అది వారికి చాలా ఇష్టం

తమ తలిదండ్రులు చేసే పనులలో చేయి కలపడమంటే పిలలకు సాధారణంగా ఎంతో ఆనందంగా వు టుంది ఇది వీలుకాకపోవడం వారంతట వారే ఏదో పనిచేస్తూ వుంటారు.

కంలో వున్నవి

ఒక్కొక్క అక్షరంతోపాటు ఆ పుటలోని ఒక చిన్నయీలాంటి ఉపకరణంఅమర్చారు అక్కడ ఆపుటకు వ్రేలితోశేలిక నొక్కితే ఒక ప్రత్యేక ధ్వని వస్తుంది పసిపిల్లలు ఆ అక్షరాలను గుర్తు పెట్టుకోవడంలో ఈ పద్ధతి సరదాగానూ ఆసక్తిదాయకంగానూ ఉ టుంది

అక్షరాభ్యాసం దశలో పిల్లలకు ఇట్లే పద్ద పాఠశాలలో కూడా ఈ చిన్న పుస్తకం మంచి బోధనోపకరణగా ఉపయోగపడుతుంది.

ఇంగ్లీషులోనైతే మార్కెట్‌లో ఇలాంటి పుస్తకాలు కావలసినన్ని లభిస్తాయి తెలుగు మాత్రం బహుశా ఇలాంటి పుస్తకం ఇదే మొదటిది

—తు ల

శేరళ గవర్నరు సలహాదారుగావున్న శ్రీ గో దన్‌నారాయణ్ ఈనెల 14వ తేదీన తన పదవినుండి విడుదలై ఢిల్లీకి వెళ్ళారు.

నారసింహలేహ్యం

బంగారు వంటిది మేహము విశ్కాక విస్తుత్తవను హరించి బలమును రక్తవృద్ధిని కలిగించును 20 రు డబ్బీ రు 3 50

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి దక్కగా విరేచనమును జీర్ణశక్తిని కలిగించును 1 రు డబ్బీ రు 1-25 పోస్టేజి రు 1-25, మా కాటలాగు, కాలెండరు ఉచితం

పి సి ఏ అండ్ కో, ఆయుర్వేదసమాజం పెరిదేపి నెల్లూరుజిల్లా

కెండరు నోటీసు

రామచంద్రపురం మున్సిపాలిటీకి పిల్లర్ పాయింట్లు పైపులు వగైరా సప్లయి చేయుటకును మరియు విగించుటకును సీలు కెండర్లు మున్సిపల్ కమిషనరు వారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని ది 25 3-65వ తేదీ పాయంత్రం గం 4 00 ల వరకు తీసుకొనబడును అదేరోజు పాయంత్రం గం. 4-30 లకు తెరువబడును ఒక రూపాయి యీ మున్సిపల్ ట్రెజరీలోజమకట్టి షెడ్యూలు పొందవచ్చును అ దరఖాస్తు కూడా చెల్లించి రసీదు కెండరుతో పాటు జతపర్చవలెను. ఇతర వివరములు మున్సిపల్ ఆఫీసు పనిచేయు వేళల పొంద వచ్చును

(సం) ఆర్ రామారావు
కమిషనర్
రామచంద్రపురం మున్సిపాలిటీ



దొంగలు క్రూరమృగములనుండి రక్షించుకొండి ఉల్లాస ప్రయాణములకు యాత్రలకు జాబితాలో ఉపయోగకరమైనది అదోమేటిక్ రివాల్వర్ పిస్టలు ఏర్పాటుకలదు శేలెర్తి పని, పెదర్వతి మరియు దీనినుండి వెలువడు విస్ఫు రస్ఫులు మిమ్మల్ని ప్రమాదములనుండి కాపాడును

నెం. 777 రకం ... రు 10/-
నెం 888 రకం ... రు 12/-
25 షాట్లు ఉచితము
(ఆటోమేటిక్ 50 షాట్ల ఎక్స్‌ట్రా)
నెం 999 రకం ... రు 15/-
అదనముగా 100 షాట్లు ... రు 5/-
లోడ్ 25 రు 6/- పోస్టేజ్ ... రు 2/-

INDO AMERICAN CO.
Forjett St., BOMBAY-26

విజ్ఞులైన తల్లిదండ్రులు కుటుంబ నియంత్రణకై కౌన్‌టాబ్
గర్భనిరోధక మరుగుమాత్రలనే వాడుతారు.
వాడకం అతి తేలిక నమ్మకమైనవి చౌకగా చౌక
ఇండియా ప్రభుత్వం అతిశయోక్తిగా అనుమతించినవి
వాడక విధానం వివరంగా పెట్టెలోపలి కాగితంలో పేర్కొనబడింది
స్మిత్, స్టాన్‌స్ట్రీట్ & కం, లిమిటెడ్
హైదరాబాద్ విజయవాడ





గల్పిక

మోడ్రన్ ఆర్ట్

—మహమ్మద్ ఇస్మాయిల్

"టోయ్"

"సార్!

ఇంకా అవలేదా?"

అయిపోయింది సార్"

ఆ ద్రా దీ దాటిపిడ్!"

"యస్సార్!"

"నిర్యాని బాగా మండిందావుగా?"

ఎక్స్‌లెంట్‌గా సార్! కోడిపుర్మా కూడా బాగా ఇదిరింది సార్."

ఊఁ!

విస్కీ కూడా రెడీ చేయిందాను."

గుడ్!"

వాటిలిచిగో సార్!"

ఊఁ! మరి లాడ్డికి ఫోన్ చేశావా?"

చేశానండీ"

ఏమన్నాడు రహీం?"

మాటయాతై అన్నాడు సార్

"సరే అన్నాడా?"

"ఆఁ మస్తాన్ తో వంపుతానన్నాడు సార్

"ఇంకెప్పుడు? అర్ధరాత్రి కావస్తోంది"

మీరు బాలాకాలం తర్వాత హైద్రాబాద్ వచ్చారని మీకోసం కొత్తగా త్రిని స్పెషల్‌గా ఎంపుతున్నానన్నారు.

ఏర్పాటులే! నిర్యానీ, కుర్మా శే ఇద్దరికి తెలుసుగా?

"తెలుసు సార్ సార్! అవిడొచ్చి నట్లుంది మస్తాన్ వస్తున్నాడు

ఊఁ!

* * *

"సలాం జనాబ్!"

సలాం సలాం తెచ్చావా మస్తాన్?"

తెచ్చాను జనాబ్"

వ పించు"

అచ్చా జనాబ్"

* * *

"అమ్మాయి వచ్చింది జనాబ్ నేను వెళ్తున్నా జనాబ్

మస్తాన్! తలుపు మూసివెళ్ళు"

ఠీక్ హై జనాబ్! నేను బయట టాక్సీలో కూచుంటాను?"

* * *

"అరే! ఆ మూల అట్లా పక్కకు తిరిగి నిలబడ్డావెందుకు? సిగా? సిగే దుకు? అయినా నీ కే దుకు సిగ్గు? ఇటా అక్కడ తలుపు దగ్గర ఎందుకు నిలబడ్డం? నువు తురకదానివేమిటి? హైద్రాబాద్ సరుకు గుడ్ లడ్కీ! తుహారానామ్? బాత్‌నహీఁ! జనాబ్ నహీఁ! అచ్చా! బ్రాందీ పీతీ?"

"వద్దు"

ఓహో! నువు తురక పడుకువు కాదన్న మాట రా రా మందం దగరకు రా ఎందుకట్లా దూరంగా తలుపుదగర నిలబడ్డావ్? అరెరె! ఏయ్ నిన్నే వెనక్కుతిరిగి వెళ్ళిపోతున్నావే నిన్నే ఏ అమ్మాయ్ ఆగు తలుపుతీసు ఆగు

"నే వెళ్ళిపోతా, నాచేయి వదలండి.

"ఎవరూ!!! శశీ!! నువ్వా? నన్ను చూడా పారిపోతున్నావ్? ఏడుస్తావెందుకు? ఏమి టీ బ్రతుకు? ఈ మార్ ఏమయ్యాడు?

తెలీదు"

"తెలీదా? అదేమిటి?"

నన్ను అమ్మేశాడు. ఎక్కడికో పారిపోయాడు"

ఏమిటి నువ్వనేది ఏమిటిదంతా?

ఇద్దరం లాడ్జింగులోవుంది డబ్బు కు ఇబ్బంది వచ్చివచ్చింది ఉద్యోగం చూస్తా చూస్తానంటూనే నాకు తెలీకుండా లాడ్జింగ్ ప్రొప్రైటర్‌కు అయిదువందలకట అమ్మి ఎక్కడికో పారిపోయాడు ఈమార్ లాడ్జింగ్ ప్రొప్రైటర్‌కు నే విప్పుడు దొరినను

కౌంట్రర్ : బ్రూట్! నీకు బుద్ధి లేదనలు! 'కులాలు వేరు, వాడు ఏమయ్యాడు' అంటే లెక్కచేయకుండా అడదానివనే జ్ఞానమైనా లేకుండా ఆ అడ్డమైన వెధవతో లేచిపోయావు ముందు వెనుక లాలోచించావా? కుటుంబ గౌరవం ఏమవుతుందో ఆలోచించావా? ప్రేమిందా నన్నావు వాణ్ణి —"

నేను వెళ్ళిపోతాను

"ఎక్కడికి? ఇంటికి రా పోదాం రా 'రాను

ఏం?

"ఏం లేదు!"

'నోర్మూసుకు నావెంటరా? ఈ పక్క బ్రతుకు బురద బ్రతుకు ఎందుకు?"

నీ బ్రతుకు మాత్రం ఏమిటట్టుడు?'

"నోర్మయ్!"

సరే నే వెళ్తున్నా"

"ఆగు."

"నేను నీ చెల్లినీ చెల్లితో కూడా "

"ఒళ్ళుమ్ముకునే పక్క లంజ నా చెల్లెలు కాదు "

"ఒళ్ళు తెలీకుండా లాగి అడవాళ్ళ ఒళ్ళు కొనే బజ్జా మాత్రం నా అన్నయ్య అవుతాడా?"

"షటప్"

విశ్వార్థం కావాలి మనకు
సహనం కావాలి కొంత
త్యాగం కావాలి కొంత
కనిపైన ఆశ విలువు
స్థయిర్యం కావాలి మనకు
తలవంచని ధీరత్వం
నిండుకొనాలి మనకు
ఒకని కొరకు పదిమందిని
పడుగురాడై ఓకే ఒకడు
జ్వలించాలి
స్వలించాలి ॥రం॥

వేలగట్టి పోతలన్ని
ఏకమైతే ఒక ఎంబు
వేలకంటా లోకపై
ఎదిరిస్తే విజ్ఞనం
చేయచేయు కలుపు దీక
చేయలేని దే మున్నది ॥రం॥

ఒకటి ఒకటి ఏకమైతె
ఒకటే అవుతుంది నిజం
రెండు మూడు ఏకమైన
ఒకటే అవుతుంది నిజం
తలల లెక్క కాదు అది
తలపొకటే ననటం అది
అది సంఘానికి సూత్రం
అదే బలానికి భాష్యం
నడవండోయ్
యువకులారా
ఇకనైనా కదలండోయ్ ॥రం॥

బాధలు ఉంటే ఉన్నవి
బడుపులు పడితే పడవది
కాని మన కృషి ఫలితం
సమున్నత జీవితం
ఎత్తులనాటిన చేతులు
మలినము లొతాయి నిజం
కొంతివనులు పూయించే
కనక కాలాన్ని తెచ్చే
దెవరంటే ఆ చేతులే,
ఆ చేతులె మనచేతులు...
ఆ ధ్యేయమె మన గీతులు
కావాలని
కదలండోయ్
తలనీ ముందుకుపోదాం
తలనెత్తక
బ్రతకండోయ్
మనమా
మానవులమవుదాం